క్లుప్తంగా

మేమంతా మోదీ వెంటే ఉంటాం



నర్సాపూర్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్: మేమంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటే ఉంటామని పలువురు బీజేపీ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. సోమవారం పట్టణంలోని చౌరస్తాలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేశ్‌గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిన్న రమేశ్‌గౌడ్, పార్టీ జిల్లా కార్యదర్శి రాజేందర్, పార్టీ నాయకులు సురేశ్, యాదగిరి, ఎల్లం, రమణారావు, అంజనేయులుగౌడ్, నగేశ్, రాంరెడ్డి, బాల్‌రాజ్ తదితరులు మేమంతా మోదీ వెంటే ఉంటాం తదితర నినాదాలతో ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు.

సమాజసేవలో బ్రహ్మకుమారీలు

రామాయంపేట(మెదక్): బ్రహ్మకుమారీలు సమాజసేవకు పాటుపడుతున్నారని తహసీల్దార్ రజనికుమారి పేర్కొన్నారు. సోమవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మకుమారీస్ ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంతకుముందు తహసీల్దార్ శివ ధ్వజాన్ని ఆవిష్కరించారు. బ్రహ్మకుమారీల హైదరాబాద్ ప్రతినిధి అంజలి, బ్రహ్మకుమారీల రామాయంపేట కేంద్రం ఇన్‌చార్జి సుజాత తదితరులు పాల్గొన్నారు.

గురుపాదగుట్ట ఉత్సవాలు ప్రారంభం



హోమం నిర్వహిస్తున్న అర్చకుడు

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట శివారులోని గురుపాదగుట్ట శివాలయంలో ఉత్సవాలు సోమవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏటా ఆలయంలో ఉత్సవాలు, ఎడ్లబండ్ల ఊరేగింపు, శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తారు. మొదటి రోజు ఆలయంలో పుణ్యాహవచన, హోమం, అన్నపూజ, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కనకరాజు, ధర్మకర్త బలరాం సంగమేశ్వర్, అర్చకుడు దత్తాత్రేయ స్వామి తెలిపారు.

నిబంధనలు పాటించాలి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: వేలం ద్వారా తైబజార్, పశువుల చిట్టీలను కైవసం చేసుకున్న వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ చెప్పారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ అధ్యక్షతన మున్సిపాలిటీ పట్టణ పరిధిలో తైబజార్, పశువుల చిట్టీ, కసాయి వధశాల నిర్వహణను వేలం వేశారు. సందీప్ తైబజార్‌ను రూ.23లక్షల పది వేలకు, పశువుల చిట్టిని శ్రీకాంత్ రూ.ఒక లక్ష 55వేలకు వేలం ద్వారా దక్కించుకున్నారు. కాగా కసాయి వధశాల వేలంను ఈనెల 13న నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాంచందర్, యాదగిరి, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ



బంగారు, రజత పతకాలతో విద్యార్థినులు

చిన్నశంకరంపేట(మెదక్): మనోహరాబాద్‌లో నిర్వహించిన జాతీయ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్‌లో నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఐదుగురు బాలికలు తమ సత్తా చాటి బంగారు పతకాలు సాధించారు. నార్సింగికి చెందిన గీతిక, వర్షిణి, సహస్ర, వైష్ణవి, నరేందర్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. అలాగే యశస్విని, శరణ్య, సాయిచరణ్, వికాస్ ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పథకాలు పొందారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ సంపత్‌కుమార్‌ను గ్రామ ప్రజా ప్రతినిధులు అభినందించారు.

రోగులకు పండ్ల పంపిణీ

నర్సాపూర్: గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అకుల్, పాస్టర్స్ సురేశ్, దేవదాస్ పాల్, లక్ష్మణ్‌పాల్, ఇతర ప్రతినిధులు సాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రోటోకాల్ పాటించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి
- కౌడిపల్లి పీహెచ్‌సీని వెంకట్రావ్‌పేట గేట్ వద్దకు మార్చాలని తీర్మానం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): అధికారులు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని, అనామకులకు ప్రాధాన్యం ఇచ్చి అనవసర సమస్యలు తెచ్చుకోవద్దని ఎమ్మెల్యే సునీతారెడ్డి హెచ్చరించారు. సోమవారం కౌడిపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయలకు అతీతంగా కలిసి పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. అధికారులు తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. మండలానికి రూ. 1.42కోట్లు ఉపాధిహామీ నిధులు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించాలన్నారు. సమస్యలుంటే తెలియజేయాలని చెప్పారు. వేసవి సందర్భంగా రైతులకు గ్రామస్తులకు ఎలాంటి విద్యుత్, మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీరు వస్తుందని ఎక్కడైన సమస్య ఉంటే తెలియజేయాలన్నారు. సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని చెప్పారు. కౌడిపల్లిలో పీహెచ్‌సీ, సీహెచ్‌సీ ఒకే చోట ఉన్నందున పీహెచ్‌సీని వెంకట్రావ్‌పేటగేట్ వద్దకు మార్చాలని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ప్రతిపాదించారు. దీంతో దాన్ని ఎంపీపీ రాజునాయక్, సభ్యులు ఆమోదించి తీర్మానం చేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి కలెక్టర్‌తో పాటు ఉన్నత అధికారులకు చెప్పి పీహెచ్‌సీ షిఫ్ట్ అయ్యేలా చేస్తానని చెప్పారు. ముత్రాజ్‌పల్లికి విద్యుత్ పోల్స్ కావాలని ఎంపీటీసీ ప్రవీణ్ కోరారు. ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పోల్స్ రాగానే సర్వేచేసి వేస్తామని తెలిపారు. ముత్రాజ్‌పల్లిలో కుంట స్థలం కబ్జా అవుతుందని అధికారులను చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు స్పందించి, పరిశీలించి కబ్జాలను తొలగిస్తామని చెప్పారు. ఎంపీటీసీ సునీత మాట్లాడుతూ.. మహ్మద్‌నగర్ ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తీర్చాలని కోరారు. దీంతో పాటు ఐకేపీ, ఉపాధిహామీ, పీహెచ్‌సీ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పశువైద్యం, రెవెన్యూ తదితర శాఖల అధికారులు వారి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, ఎంపీడీఓ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోర్ మోటార్లు రిపేరు చేస్తాం

మహిళల నిరసనకు స్పందించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్



నీటి సమస్యపై ఆరా తీస్తున్న స్పెషల్ అధికారి, భగీరథ ఏఈ భిక్షపతి

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలో ఖాళీ బిందెల నిరసన అనే వార్త 'సాక్షి' పేపర్‌లో ప్రచురితమైంది. దీంతో సోమవారం అధికారులు ఆ గ్రామానికి వెళ్లి నీటి సమస్యకు పరిశీలించారు. ఈ మేరకు మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి స్పెషల్ అధికారి, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి కాలనీలో నీటి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలో మొత్తం 55 జనాభా ఉందని, వారి కోసం 60 వేల లీటర్ల నీటి ట్యాంక్ ఉందన్నారు. దీని ద్వారా రోజు రెండు పూటల నీరు ఇంటింటికీ వెళ్తుందన్నారు. కాలనీలో డైరెక్ట్ పంపింగ్ ద్వారా బోర్ వేశామన్నారు. కానీ గ్రామంలో వేసవి కాలం దృష్ట్యా బోర్ మోటార్లు రిపేరు రావడంతో నీటి సమస్యతో ఎదుర్కొంటున్నారని వివరించారు. ఇందుకోసం గ్రామ పంచాయతీ నిధులు రాగానే బోర్ మోటార్లు రిపేరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సబిత, మిషన్ భగీరథ వాటర్‌మెన్, కారోబర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల మైదానాన్ని కాపాడండి

మెదక్ కలెక్టరేట్: వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మైదానాన్ని కాపాడాలని ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మెదక్‌లో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. వెల్దుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల మైదానంలో అక్రమంగా గ్రంథాలయ నిర్మిస్తున్నట్లు చెప్పారు. దీన్ని వెంటనే నిలిపివేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచేలా కృషి చేయాల్సిన అధికారులు, నాయకులు ఆటస్థలంలో ఇతర నిర్మాణాలు చేపట్టడం దారుణమని పేర్కొన్నారు. అధికారులు స్పందించి పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించి విద్యార్థులకు క్రీడా ప్రాంగణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి ఉదయ్, కార్యకర్తలు ప్రదీప్ పాల్గొన్నారు.

భూములకు హద్దులు చూపండి



సర్టిఫికెట్లతో నత్నాయపల్లి లబ్ధిదారులు

నర్సాపూర్ రూరల్: మిగులు భూముల పంపిణీ లబ్ధిదారులకు హద్దులు చూపి న్యాయం చేయాలని మండలంలోని నత్నాయపల్లి గ్రామస్తులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2005లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అప్పట్లో సాగు భూమిలేని 20 మందిని గుర్తించి నత్నయ్యపల్లి సమీపంలోని ధర్మారంలో సర్వే నంబర్ 18లో 23 ఎకరాల 32 గుంటల మిగులు భూమిని, సర్టిఫికెట్లు అందజేశారు. అప్పటి నుంచి నేటికీ హద్దులు చూపక పోవడంతోపాటు రైతుబంధు, రైతు బీమా, కిసాన్ యోజన వంటి పథకాలు ఇవ్వడం లేదని లబ్ధిదారులు విలేకరులతో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఆ భూములకు హద్దులు చూపి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌తో పాటు తహసీల్దార్‌కు సైతం వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

స్వయం పాలన దినోత్సవం

రామాయంపేట(మెదక్): మండలంలోని కోనాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకొన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవీందర్ గౌడ్, ఉపాధ్యాయుడు నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయొద్దు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సునీత

కౌడిపల్లి(నర్సాపూర్): బాల్య వివాహాలు చేయొద్దని ఏఆర్‌ఈఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సునీత తెలిపారు. సోమవారం మహిళా శిశుసంక్షేమ శాఖ, ఏఆర్‌ఈఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కౌడిపల్లి, రాయిలాపూర్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు పెళ్లీడు వచ్చే వరకు పెళ్లి చేయొద్దన్నారు. బడిఈడు పిల్లలందరు బడిలో ఉండాలని చెప్పారు. పిల్లల చేత పనులు చేయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికార కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, కవిత, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు బాలరాజు, రాధకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్



చేగుంట(తూప్రాన్): ఎండిన పంటలను పరిశీలిస్తున్న రైతు రక్షణ సమితి జిల్లా నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): నీటి కరువు, విద్యుత్ సరఫరా ఇబ్బందులతో ఎండిపోతున్న పంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్ అన్నారు. సోమవారం నార్సింగి మండలం నర్సంపల్లి పెద్దతండాలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఎండిన పంటలను పరిశీలించి ఎకరాలకు రూ.20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు రక్షణ సమితి జిల్లా నాయకులు మైసయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, నర్సారెడ్డి, నరేందర్, అశోక్‌రెడ్డి, రాజు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రక్షణ సమితి జిల్లా నాయకుడు యాదాగౌడ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను రైతు రక్షణ సమితి జిల్లా నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో మైసయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, నర్సారెడ్డి, నరేందర్, అశోక్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ అర్చకులు సంగమేశ్వరశర్మ, శివప్రసాద్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ధర్మకర్తలు ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రాజేశ్వర్ దంపతులు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి దంపతులు, మహిళలు శివపార్వతులకు ఓడి బియ్యం సమర్పించారు. అనంతరం వర్థక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్‌లు శ్రీమాన్‌రెడ్డి, రామకిష్టయ్య, వర్థక సంఘం నాయకులు అల్లెంకి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, సంతోష్, వనం నర్సింలు, అంజనేయులు, వెంకటేశం, సుధాకర్ పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో చెరువు కట్ట మరమ్మతులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. సెగల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగోజిగూడ, పిల్లుట్ల గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, ఉప తహసీల్దార్ షఫియుద్దీన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు చంద్రగౌడ్, యాదగౌడ్, వెంకట్‌రెడ్డి, రవి, చింతస్వామి, గంగాధర్, సంస్థ ప్రతినిధులు సునీల్, వేమనారాయణ, సాయికుమార్ ఉన్నారు. మండలంలోని రెడ్యా తండాలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చండి గ్రామంలో మల్లన్న ఉత్సవాలకు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్‌గుప్తా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, ముత్యంరెడ్డి, సంజీవచారి, శ్రీశైలంయాదవ్ ఉన్నారు.

బీరప్ప జాతర

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని శేరీల గ్రామంలో బీరప్ప ఉత్సవాలు కుర్మసంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. వారం రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు కల్యాణం, గావురంగం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్‌లో సీసీరోడ్డు పనులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఆర్ డిప్యూటీఈఈ అమరేశ్వర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఈ ప్రభాకర్, ఏపీఓ పుణ్యదాస్, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత, ఎంపీటీసీ సునీత, నాయకులు మహిపాల్‌రెడ్డి, కృష్ణనాయక్, బాలాగౌడ్, సత్యాగౌడ్, వీరారెడ్డి, వెంకన్న, యాదుల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



మహిళలను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. పిల్లల్లో మానసిక పరివర్తనకు ఇంటితో పాటు బడి, గుడి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దారుణాలకు ప్రధాన కారణం తల్లిదండ్రుల పెంపకమేనని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి సంస్కృతి, సంప్రదాయాలు, విలువల గురించి వివరించాలన్నారు. అనంతరం మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కమిషనర్ జానకీరాం సాగర్, టీపీఓ భూపతి, ఆర్‌ఓ అర్షద్, శానిటరి అధికారి మహేశ్, మెప్మాపీడి ఇందిరా పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



చేగుంట(తూప్రాన్): విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

చిన్నశంకరంపేట(మెదక్): బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని తహసీల్దార్ మన్నన్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బ పాఠశాలలో బేటి బాచావ్-బేటి పడావ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గీతా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, భారతీ పాల్గొన్నారు.

నార్సింగి మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాలలో విద్యార్థులకు నారీశక్తి రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఎంపీపీ సబిత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఆర్‌ఐ నవీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ..

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి కాలనీ కస్తూర్బా బాలికల పాఠశాలలో నారీశక్తి భాగంగా విద్యార్థినులకు ఫిట్‌నెస్ రన్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ శ్రీనివాస్ హాజరై విద్యార్థినులు గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ శ్రీవాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైనీసువర్ణ, పంచాయతీ కార్యదర్శి సుల్తానా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రన్నింగ్ పోటీలు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా నారీశక్తి ఫిట్‌నెస్ ఆధ్వర్యంలో రన్నింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ స్వరూప, ఎంపీపీ సిద్ధరాములు, బాబు, కిష్టారెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి, హెచ్‌ఎం మహేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువు, క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

వెల్దుర్తి(తూప్రాన్): విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి అన్నారు. వెల్దుర్తి కేజీబీవీ పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నారీశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆలయ నిర్మాణానికి విరాళం**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని ముగ్దుంపూర్ గ్రామంలో ఆలయ నిర్మాణంకు జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా విరాళం అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి రూ.51 వేల నగదు సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన ఎండీ నాజీరొద్దీన్ అనారోగ్యంతో మృతిచెందడంతో రూ.పది వేల ఆర్థికసాయం అందజేశారు.

◆ **నార్సింగిలో ఉర్సు**

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో 49వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అనంతరం మహారాష్ట్ర పార్టీకి చెందిన జలాల్ జిలాని ఆధ్వర్యంలో ఖవ్వాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, నిర్వాహకులు మహమ్మద్ లాయక్ పాషా, అన్వర్‌పాషా, మహ్మద్ బాఖర్, ఖాజా, పాషా పాల్గొన్నారు.

◆ **బీజేపీ బూత్ కమిటీ ఏర్పాటు**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సలాబత్‌పూర్‌లో బీజేపీ బూత్ కమిటీని ఏర్పాటు చేశామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ సోమవారం తెలిపారు. బూత్ అధ్యక్షుడిగా దుర్గేందర్, ప్రధాన కార్యదర్శిగా కాత్రోత్ భిక్షపతి, వివిధ శాఖల సభ్యులుగా ప్రభాకర్‌గౌడ్, వంశీ, రవీందర్, వెంకటేశ్, యాస్మిన్, మోమిన్, విక్రమ్, మొగులాగౌడ్, నవీన్‌గౌడ్ తదితరులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగంగౌడ్, మోమిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని గౌతాపూర గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు ఆదర్శ యూత్ అధ్యక్షుడు శ్యామ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, యూత్ సభ్యులు మల్లేశం, ప్రశాంత్, మహ్మద్, అష్రఫ్, కృష్ణ, సత్యం, భూమయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

◆ **రంగాయపల్లి ఉన్నత పాఠశాలలో..**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని రంగాయపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పదో తరగతి వార్షిక పరీక్షల కోసం ఉచితంగా పరీక్షాప్యాడ్, స్టేషనరీ వస్తువులను గ్రామ యువకుడు శేఖర్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంజీవరావు, ఉపాధ్యాయులు, మహేశ్, బాబు, నందు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **కేసీఆర్‌ను కలిసిన మండలాధ్యక్షుడు**

టేక్మాల్(మెదక్): రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్‌ను సోమవారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

◆ **ఓబీసీ సంక్షేమానికి బీజేపీ కృషి**

కొల్చారం(నర్సాపూర్): కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓబీసీల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం మండలాధ్యక్షుడు దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆనంద్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, రాష్ట్ర ఓబీసీ సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్, ఓబీసీ మండలాధ్యక్షుడు నాగరాజుగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎల్లం, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

◆ **వ్యాసరచన పోటీలు**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వరిగుంతం పాఠశాలలో సోమవారం పూర్స్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లను సన్మానించారు. హెచ్‌ఎం జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ **భూమి గొడవతో వ్యక్తిపై దాడి, తీవ్రగాయలు**

రామాయంపేట(మెదక్): భూ సంబంధిత గొడవలతో ఒక వ్యక్తిపై దాడి చేసి హత్య ప్రయత్నం చేసిన సంఘటన మండలంలోని బాపనయ్య మోతుకుల తండాలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బిచ్యానాయక్‌కు అదే తండాకు చెందిన మరికొందరికి మధ్య కొంత కాలంగా భూమి విషయమై గొడవలు జరుగుతున్నాయి. దీంతో ఇద్దరు వ్యక్తులు కలిసి బిచ్యా నాయక్‌పై దాడి చేసి తీవ్రంగా కొట్టి గాయపలిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రంజిత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

◆ **బ్యాంకు పథకాలపై అవగాహన**



నర్సాపూర్: ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాంకు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర్లు చెప్పారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు ఆర్థిక అక్షరాస్యత అంశంపై ఒక శిక్షణ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడుతూ... మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎస్‌బీఐ శాఖ మేనేజర్ సునీల్ గాంధీ మాట్లాడుతూ.. బ్యాంకుల సేవలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఏపీఎం గౌరిశంకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గీత పాల్గొన్నారు.

◆ **వైభవంగా రథోత్సవం**

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో ఉత్సవాలు సోమవారంతో వైభవంగా ముగిశాయి. ఆదివారం రాత్రి ఆలయ ఆవరణలో క్షుల నృత్యాలు, భజనల మధ్య డప్పుచప్పుల్లతో రథోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

◆ **సంగమేశ్వరాలయ అభివృద్ధికి కృషిచేస్తా మైనంపల్లి హన్మంతరావు**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలోని పురాతన సంగమేశ్వరాలయ అభివృద్ధికి కృషి చేస్తానని మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం రుద్రారంలోని సంగమేశ్వర ఆలయంలో మైనంపల్లి హన్మంతరావు, వాణి దంపతులు శివాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువత నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను బ్యాటింగ్ చేసి క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీపీలు అరుణ, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కార్యదర్శులు తస్యానారాయణ, మనోజ్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మణ్, సిద్ధిరాములు, ఎంపీటీసీ శివరాములు పాల్గొన్నారు.